16 పేజీలు అణా: స్థాపితం 1930 R. No. M. 3152

# జమీన్‌రైతు

—సంపాదకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు.

సంపుటం 11 | శుక్రవారము : నెల్లూరు : 4-10-40. | సంచిక 40

ఈ వారంలో—
1. నెల్లూరు ముచ్చట్లు.
2. యుద్ధ పురాణం.
3. వెంకటగిరి చిరుతపులులు.
4. జమీందారీల్లో బాధలు.
5. ఇందులో ఏదినిజం?
7. సర్ప మెప్పుడు?
6. గాంధీ- వైస్రాయి లేఖలు.

# ఈదూరుచావు

## ఈశ్వరరెడ్డి పిటీషన్ మీద డిప్టీకలెక్టరుగారి విచారణ-

"ఈదూరు కాపురస్తుడున్నూ, పంచాయతీబోర్డు మెంబరున్నూ అయిన పి. ఈశ్వరరెడ్డిగారు వకీలు వెన్నెలకంటి రాఘవయ్యగారిద్వారా జిల్లా మేజస్ట్రేటుకు తే 27 ది యీ క్రింది పిటీషన్ పెట్టినాడు—

"ఈదూరు కాపురస్తుడు బండికట్టు నారాయణ బత్తుని మరణం అనుమానానికి కారణమౌతున్నది.

తూపిలి కామమ్మ, నాదూరు కృష్ణమ్మగార్ల యింట్లో చోరీకేసు సందర్భంలో ఈనారాయణ బత్తుడు తే 20-9-40 ది రాత్రి 10 గం॥ల దాకా ఇందుకూరుపేట సబ్ యిన్స్పెక్టరు, నెల్లూరు సర్కిల్ యిన్స్పెక్టరుగార్ల కస్టడీలో ఉండినాడు.

తే 19 దిన సబ్ యిన్స్పెక్టరు, తే 20 ది ఉ॥ 10 గం॥కు సర్కిల్ యిన్స్పెక్టరు ఈదూరుకు వచ్చినారు. కూడా నవాబుపేట నెం142 రు కానిస్టేబిలు, ముత్తుకూరు స్టేషనుకు సంబంధించిన బురామసాహెబు అనే కానిస్టేబిలు యింకా యితరులు ఉండినారు.

తే 22 ది సాయంత్రం కంసాలిబత్తుని శవం ఊరికి ఉత్తరాన స్మశానసమీపంలో ఉండే కావలిరెడ్డి వెంకారెడ్డి బావిలో కన్పించినది. 23 తేది ఉదయాన శవం పైటకుతీయబడింది.

చావుకుముందు ఈ బత్తునికి ఏలాటిజబ్బు లేదు.

శవాన్ని బావిలోనుండి తీసినతర్వాత పోస్టుమార్టం పరీక్షకై ఇందుకూరుపేట హాస్పత్రికి పంపబడినది.

పోలీసువారన్నట్లు ఆత్మహత్యకాదనీ, ఎవరి దుర్మార్గం వల్లనో ఈ మరణం సంభవించిందనీ వదంతిగా యున్నది.

ఈవిషయంలో వివరాలు తెల్పడానికి చాలామంది పెద్దమనుష్యులు సిద్ధంగాఉన్నారు.

కనుక పెద్ద రివిన్యూఅధికారి అనగా నెల్లూరు సబ్ డివిజనల్ మేజస్ట్రేటువారిచేత వెంటనే విచారణ జరిగించవలెను."

ఈ పిటీషనుమీద నెల్లూరు జిల్లా మేజస్ట్రేటువారు, నెల్లూరు సబ్ డివిజనల్ మేజస్ట్రేటు (డిప్టీకలెక్టరు)కు విచారణకుపంపిరి.

నెల్లూరు డిప్టీమేజస్ట్రేటువారు 2-10-40 తేది ఉదయాన్నే ఈదూరువెళ్లి చనిపోయిన నారాయణబత్తుడి భార్యను, అల్లుడు విడవలూరు వెంకటరత్నాన్ని, కరణం కాల్వ వెంచెలునాయుణ్ణి, ఇద్దరు వెట్టివాండ్లను, చోరీపోయిన కుటుంబంవారిని, విచారించి అవసర కార్యం వల్ల నెల్లూరువచ్చినారట, తిరుగా రేపో యెల్లుండో డిప్టీకలెక్టరుగారు యీదూరు వెళ్లి కార్య విచారణ పూర్తిచేస్తారనీ తెలుస్తున్నది.

ఈవిచారణప్పుడు పిటీషనరు ప్లీడరు వెన్నెలకంటి రాఘవయ్యగారు, కాంగ్రెసు వారిచే పంపబడిన ఓరుగంటి వెంకటసుబ్బయ్యగార్లుగూడ ఆవూరులో ఉన్నారు.

రహస్యంగా విచారించి నందున ఎవరెవరు ఏమిచెప్పినది తెలియదు. కాని వారికి భయము తీర్చి నందుకు ఉన్నయదార్థం చెప్పిఉంటారనే అనుకోవబడుచున్నది.

ఒకరోజుముందు చోరీపోతే ఒకరోజు వెనక రిపోర్టు చేశారనీ, షుమారు రు 1600 లకు చోరీపోతే షుమారు రు 450 లు క్రయం వేశారనే మున్నగు విషయాలు చోరీపోయిన యింటివారు చెప్పినారట.

వదంతికి తగ్గట్టు గ్రామమునసబ్ మెమోబుక్కులో ఈ రిపోర్టుకుముందు నెంబరు కేకే కూడా ఆపుస్తకంలో గసీ అయినట్టురూమరు!

ఈచోరీ విషయం విచారించడానికి 3-10-40 తేదిన డిప్టీసూపరెంటుగారు యీదూరువెళ్లినట్లు తెలుస్తుంది. కాని అన్నివిషయాలు సబ్ డివిజనల్ మేజస్ట్రేటుగారు విచారిస్తేనే తృప్తికరంగా ఉంటుందని గ్రామస్థుల అభిప్రాయంగా ఉన్నట్టుంది.

మరియూ ఈచోరీ విషయంలో గ్రామమునసబు పోలీసువారి చర్యలనుగూర్చి చోరీపోయిన కామమ్మ, కృష్ణమ్మగారలు పైవారికి పిటీషన్ పెట్టనున్నారనీగూడ తెలుస్తుంది.

—మా ప్రత్యేకవిలేకరి.

# వెంకటగిరి దివాణం

## ఇది లీగల్ అడ్వయిజరు లోపంకాదా?

కాలేజీ కమిటీ రు 50 వేల తకరారు ఎందుకు కోర్టుకెక్కాలె? జడ్జిగారి మనస్సునెందుకు చీకాకుబెట్టాలె? రాజా పేరు నెందుకు దుర్వినియోగం చెయ్యాలె? చివరకు రాజీగా ఎందుకు కమిటీకి ఆ మొత్తం వదలాలె? ఇందులో రాజాకు వచ్చిన గౌరవప్రతిష్టలుగాని, ధనలాభంగాని ఏది? ఇందులో మిగిలింది వేదాంతాచారిగారికి ఫీజు వెయ్యి రూపాయిలే గదా?

సుందుకు దివ్యతో 1916 లో చనిపోయిన రాజాగారు V. R. హైస్కూలు నిమిత్తం కోఆపరేటివ్ బ్యాంకిలో 50 వేల రూపాయలు పెట్టి దాని వడ్డీ డ్రాచేసి హైస్కూలు కమిటీకి యిస్తుండినారు. వారిమరణానంతరం ఆ మొత్తం 50 వేలు డ్రాచేయడానికి ఈమధ్య రాజాగారు ప్రయత్నంపగా హైస్కూలుకమిటీవారు ఆక్షేపణచేశారు. దానితో బ్యాంకిలో ఆడబ్బు నిల్చిపోయింది. బ్యాంకువారు చూచిచూచి యీడబ్బు ఎవరిది? ఎవరికివ్వాలె? అని కోర్టులో దావావేశారు. హైస్కూలు కమిటీలో సభ్యులుగాఉన్న వేదాంతాచారిగారు కమిటీకి రాజీనామాయిచ్చి రాజాగారిపక్షం వకాల్తాతీసుకున్నారు.

ఈ పరిస్థితుల్లో రాజీప్రసక్తి జరిగింది. హైస్కూలు కమిటీ 12 సభ్యుల్లో రాజాగారికి యిదివరకు యిద్దర్ని నియమించే హక్కు ఉంది. మరి ద్దరిసభ్యుల్ని నియమించే హక్కు రాజాగారికి యిచ్చేట్లున్నూ, వారు 50 వేలరూపాయలు స్కూలుకు వదిలేట్లు రాజీప్రస్తావన వచ్చింది. కమిటీవారు కొంచెం పెద్దలను పిలిచి అడిగారు. ఎవ్వరు వప్పలేదు.

తర్వాత రాజాగారికి సరైన సలహాలేదని తోచిందికాబోలు రాజాగారి స్వయంగా హాజరు కావాలన్నారు ఈ కేసులో జడ్జిగారు.

కాని రాజాగారికి కోర్టుకురావడం ఇష్టంలేక దానిమీద హైకోర్టుకు స్టేపెట్టారు. అగ్గరైంది.

తర్వాత లీగల్ డిపార్టుమెంటు ఏమి ఆలోచించిందో కాని స్కూలు కమిటీవారితో సంప్రదించి కమిటీసీట్లు 12 నుండి 14 కు పెంపుచేసుకునేట్లున్నూ, రాజాగారికి పాతసీట్లు 2 కొత్తసీట్లు 2 కల్సి 4 సీట్లు యిచ్చేట్టున్నూ, రు 50 వేల రూపాయలు కమిటీకి యిచ్చేట్టు రాజీనామా డిక్రీ జరిగింది.

తర్వాత ఈ తగిలిన దెబ్బలు మాన్చుకోవడానికి టీపార్టీలు జరగడం వగైరా సర్వంతా మా[illegible] జరిగిందేగద!

ఇంతా చేసిన దానికేమంటే? ఈవ్యవహారంవల్ల ఎస్టేటుకు వచ్చినలాభమేమిటి?

కమిటీడబ్బును రాజా ఆక్రమించారనే అపవాదమున్నూ, కమిటీసీట్లను 13 నుండి 14 కు పెంచైనా ఆ రెండుసీట్లు రాజా తీసుకున్నారనే అధికార వ్యామోహ నిందయున్నూ, అనవసర లిటిగేషన్ పెంచుకొంటారని నలుగురిలో అప్రఖ్యాతిన్నీ, దీనిఫలితంగా ఇతర ఖర్చులుగాక వేదాంతాచారిగారికి షుమారు ఒకసహస్రం ఫీజు క్రింద అనవసరంగా యిచ్చుకోవలసినట్లు ఏర్పడ్డదనే మాటున్నూ, చివరకు ఇవి తేలిన లాభాలు—

మొదటనే ఇరుపురికాకితాలు పరీక్షించి ఎవరి ఆకేసులో బలం ఉందో లీగల్ అడ్వయిజర్ తీసుకుని ఆప్రకారం చేస్తేపొయ్యేది?

ఇదంతా సరియైన లీగల్ అడ్వయిజర్ లేనందువల్లను, లీగల్ అడ్వయిజరు, వకీలు, ఒకరేకావడంవల్లను, ఈచిక్కులుకలుగుతున్నవని ఇలా సర్వ్యయాలు చేయడంవల్ల చెడిపొయ్యే సిటీవనరు పైవారాసు చేయడానికి లేకుండా పోతున్నదని మా రాజాగారు యీనాటికైనా గమనిస్తారా?

—ఒకరైతు.

## గుంటూరుజిల్లా రైతుసంఘము.

### ఎన్నికల తగాదా పరిష్కరించబడినది.

శ్రీమతి భారతీదేవిగారి ప్రకటన.

ఆంధ్రరాష్ట్ర కిసానుసభ అధ్యక్షులు భారతీదేవిగారి స్టేటుమెంటు.

గుంటూరుజిల్లా రైతుసంఘాధ్యక్షులు లక్ష్మీనారాయణగారు జైలులోనుండగా జరిగిన జిల్లాసంఘ నూతన కార్యనిర్వాహకవర్గ ఎన్నికలను గురించి వచ్చినతగాదా తిరిగి లక్ష్మీనారాయణగారు బయటికి వచ్చినప్పటినుంచి చేసినకృషివలన ఉభయ వర్గములవారికి రాజీ కుదిరినది.

కిసాను సభలో అన్ని రాజకీయ పార్టీలు పాల్గొంటున్నవి. పాల్గొనుట ముఖ్యఅవసరము. కిసానుసభ ప్రజాసామాన్యానికి చెందినది. వారి ఆర్థిక రాజకీయ హక్కులకొరకే త్యాగము చేస్తుంది. అందువలన వివిధరాజకీయ దృక్పథములు కలవారంతా కిసానుసభ ఆశయాలు, ఆదర్శముల కొరకు తమ వ్యక్తిగత, వివిధపార్టీల అభిప్రాయాలను, కిసానుసభ ఆదర్శానికి సమన్వయింపజేసికొని అన్నివర్గములవారితో కలసి కృషిచేసి కిసానుసభ గమ్యస్థానమునకు త్యాగము చేయవలెను. యిప్పటి క్లిష్ట పరిస్థితులలో అట్టిఐక్యత, సమ్యాద్భావము, నమ్మకము కిసానుసభలో అత్యవసరం. అది లేకపోవుటయే యీమధ్య కలిగిన భేదాలకు చాలవరకు ముఖ్యకారణమని నానమ్మకము. యీ ముఖ్య విషయాన్ని ఆలస్యముగానయిన గుర్తించి ఎన్నికల తగాదా విషయమై రాజీ చేసుకున్నందుకు గుంటూరుజిల్లా కిసాన్ సభ నాయకులకూ ప్రచారకులకు నా అభినందనములు. పార్టీ విభేదాలు మర్చిపోయి ఐక్యమత్యముతో కిసానుసభ కార్యక్రమాన్ని అమలుజరిపి మన గమ్యస్థానమగు రైతుకూలీరాజ్యమునకు కృషిచేయగోరెద.

## జింకల మందలు-

ఈసంవత్సరం జింకలమంద దారుణంగా పెరిగిపోయింది. మీరు ఒక్క వెయ్యి జింకలను ఒకమందగా చూడాలంటే సాయంత్రంపూట వెంకటగిరికి పడమరప్రాంతం రండి చూద్దురు. జింకలు జాస్తి అయినవంటే ఇహ పైరు బ్రతకనియ్యవన్నమాట. రైతులు యథేచ్ఛగా కాల్చుకోవచ్చునని ఉత్తరువిస్తే ఘనా; అన్నీ కాజేస్తాము. కాని అది ఎస్టేటు డిఫెన్సుఆక్టుకింద నేరము. వెనక మార్గ గుంట కథ విన్నారుగదా!

ఎట్లా ఈ యీతిబాధలనుండి రైతు కోలుకునేది?

పోతులు - పెంటెలు.

జింకల్లో ఓ తమాషావుంది. ఆడజింకల మందలో ఒకపోతుమాత్రం ఉంటుంది. ఇతరపోతులు ఆమందలోకి పోకూడదు. పోయినవంటే అపోతు వాటి పీకలన్నిటినిపొడిచి తరిమివేస్తుంది. అంటే ఆడజింకల్లో ఉండేపోతు ఆయడవిలో ఉండే పోతులన్నిటికంటె రాజన్నమాట.

అందువల్ల తక్కిన పోతులన్నీ ఒక గుంపుగా తిరుగుతుంటవి. ఆడవన్నీ ఒకగుంపు, మగవన్నీ ఒకగుంపుగా అడవిలో సంచరిస్తవి.

మగాళ్లు ఇక్కడ స్త్రీలమీద చలాయించే హక్కులు అడవిలో జింకలుగూడా చెలాయిస్తున్నవన్నమాట. ఆయధికారం సృష్టికర్త ఇచ్చాడుకాబోలు.

—వెంకటగిరివాలా.

## వెంకటగిరి చిటుతపులులు

### గ్రామాల్లో పశువులను యథేచ్ఛగా కొల్లగొడుతున్నవి. ఎస్టేటు జోక్యం కలిగించుకోవడం లేదు. పశువులు విపరీత నష్టం.

వెనక చిటతో, పెద్దపులో, అడివిలోకివచ్చి పట్టయితే ఎస్టేటు అప్పుడే వేటాడిదాన్ని నిర్మూలించేది. ఇప్పుడో ఆమాటే అనుకోవడంలేదు. పైగా యీసంవత్సరం పంచాంగంలో చిటుతపులుల అభివృద్ధికేకారేమో? సంఖ్య పెరిగింది ఒకటి రెండుగాదు జాస్తిగా వున్నవి. షుమారు తీరంపాటి పశువులు 12, పొరవోలు 8, అల్లూరుపాడు 7, పాలెంకోట 10, ఈవిధంగా పశువులను భక్షించినవి. అడవిలో మహాఘోరంగావుంది. రాజాగారు రైతులమీద ఉండే దయతో కాబోలు. కాల్పడంలేదు. ప్రభుత్వంవారైనా జోక్యం కలుగజేసుకోకుంటే మాపశువు సంతతంతా నష్టపడుతుందే!

—రైతు.

## ప్రక్క_జోబులు- దొంగతనాలు-

### ఇక లోపలజోబులుపెట్టండి.

—ఇంద్రగంటి.

కొత్త ఫ్యాషను వచ్చినందు మనవారికి రంగాలు ఫ్యాషను కోట్లు వాటికి ప్రక్కజోబులు ఏర్పడ్డవి. ఈకాలంలో డబ్బు, పాంకెట్ కలాలు అవిజోబుల్లో పెట్టడం, జనసమ్మర్దంలో అవి దొంగిలించబడడం జరుగుతున్నవి.

మొన్న నెల్లూరు రాజకీయ సభాజనసమ్మర్దంలో ప్రక్కజోబులో పెట్టుకొన్నందున యీ క్రిందవిధంగా దొంగతనాలు జరిగినవి.

దొంగతనాలు.

ఉపన్యాసకుడుగా వచ్చిన మారెంపూడి శ్రీహరిరావుగారి పర్సు పోయింది. దానిలో రు 30 లు ఉండినవట. వెంకటగిరి శరీర సుబ్బయ్యగారి డబ్బు రు 20 లు పోయిందట. గాదె వెల్లి సుబ్రహ్మణ్యంగారివి రు 50 ల ప్రాంసరీనోటు, రు 10 లు రొక్కం పోయినవట. మరొకరివి రు 12_8_0 లు, ఇంకొకరివి రు 1_14_0 లు పోయినవట. ఇంద్రగంటి సుబ్రహ్మణ్యంగారి పర్సుపోయింది; ఇందులో రొక్కం 0_0_1, పోస్టుస్టాంపులు 0_0_9, డాక్టరు చీటి ఒకటి ఉండినవి. ఇంకనుమందు అగస్త్యరాజు సుబ్బరాయుడుగారి పర్సుపోయింది. దానిలో 9_6_0 లు ఉన్నవట. వెంకటగిరి ... గారివి 30_0_0 లు పోయినవట.

ఇవి నాకు తెలిసిన విషయాలు. తెలియనివి ఎన్నిపోయివుంటవో? కావున ప్రక్కజోబుల్లో డబ్బు వగైరాలు ఉంచుకోకూడదని, లోపల జోబులు కుట్టించుకోవలసిందని హెచ్చరిస్తున్నాను. కుట్టుపనివారలుకూడ యీసలహా యివ్వదలచుచిది.

నాకేగనక అధికారం ఉంటే 24 గంటల్లో ఒకశాసనం జేసేవాణ్ణి. కాని అదిలేదు ఏంచేద్దాం? పోలీసు నిద్రపోతున్నదికే దానికి గూడా యీ దొంగతనాల విచారణం చాలునుకొంటా—


# అక్టోబరు 25 వ తేదీన

అఖిలాంధ్ర దేశమునందును విడుదల కానున్నది.

జయాఫిలిమ్సువారి మహత్తర సాంఘిక చిత్రము **జీవనజ్యోతి**



కృష్ణవేణి, నారాయణరావు, కమల, కుంపట్ల, ఉషారాణి నటించినది—

★

భారతనారీ పాతివ్రత్య ప్రభావము అఖిల ప్రపంచమునకు ఆదర్శప్రాయమైనది అని చాటుచున్నది.

దీనిని చిత్రించిన చిత్రమే జీవనజ్యోతి

*For Particulars Apply to:*

JAYA FILMS Ltd., **Mylapur, Madras.**

# అవీ - ఇవీ

★

పిడూరు కామేశ్వరరావు.

వివిధ దేశాలలో వివిధాచారాలుంటాయి. పలు విధాలైన శాసనాలుంటాయి. చూడండి! అమెరికా ఖండంలో అంటేరియో అనే ప్రోట హూరాన్ అనే నగరమున్నది. అక్కడ సినిమా స్టార్ "చార్లీచాప్లిన్" మాదిరి పొట్టిమీసాలు ఎవరైనా పెట్టుకొంటే వానికి కఠినశిక్ష విధింపబడునట.

ఈవిధంగానే జర్మనీలో హిట్లరు మీసము పెట్టుకొంటే వానికి కఠినశిక్ష విధింపబడునని హిట్లరు శాసించియున్నాడు. దీనిని అనుసరించి నట్లుండడానికి అచట్ట ముద్రింపబడిరా?

★

జనరల్ ఫ్రాంకో స్పెయినుకు అధికారి గాక పూర్వము స్పెయినులో ఒక విచిత్ర శాసనముండేదట.

వీధులలో తిరగేటప్పుడు పట్టువస్త్రము తొడుక్కొని నడవటానికి ఒక్క కార్మికులే అర్హులు. ఇంకెవరైనా పట్టువస్త్రములతో నడిస్తే వాండ్లకు 4 పౌనుల అపరాధము విధింపబడునని శాసనముండేదట.

కార్మికుల పరిశ్రమకు ఆపాటిగౌరవం చూపడంలో ఏమీ ఆశ్చర్యంలేదు.

జనరల్ ఫ్రాంకోగారు అధికారానికి రావడంతోటే పుణ్యంగట్టుకొని ఆశాసనాన్ని అంతరింపచేశారు.

★

"అరగడియలోనగాగల పరిణితి నెరుగంగనగునె బ్రహ్మకునైనన్." అన్నట్లు ఈక్షణంలో నున్న ప్రపంచం మరో క్షణంలో యెలా వుంటుందో?

మొట్టమొదట అంటే సినిమాల ప్రారంభదశలో సైలెంటు పిక్చర్లు తీయబడుతుండేవిగదా? అవేమైనాయి? కొన్నాళ్లకు మాట్లాడే పిక్చర్లు అయినాయి.

ఎక్కడనో దూరదేశాలలో మాట్లాడితే ఇక్కడకు వినబడడానికి రేడియోలు తయారుచేయబడ్డవి. కాలచక్రం చకచక తిరుగుతుండేటప్పటికి రేడియోలేంటి? దూరదేశాలలో ఏం జరిగేది ప్రత్యక్షంగా మన స్వంత కండ్లతో 'టెలివిజన్' ద్వారా చూడగల్గుతుంటే అది ఒక కళా? అనేకాశికొచ్చింది.

ప్రపంచంలో ఏమూలబట్టినా సంగతులు వినిపించటమే.

అమెరికా దేశంలో ఒక మాట్లాడే పుస్తకమున్నదట. దానికాగితాలుతిప్పుతుంటే వాటిలో నుంచి మాటలు, పాటలు, కథలు బహు తమాషాగా వినిపిస్తాయట.

★

ఇటీవల బొంబాయిలోని స్త్రీలు కొంతమంది ఒకసంఘాన్ని స్థాపించారు. ప్రస్తుత ప్రపంచపరిస్థితుల ననుసరించి జీవితవిధానంలో మార్పులుచేసి పొదుపు పట్టసంచేయడమే ఆసంఘము యొక్క ఉద్దేశ్యము. ఆసంఘ ప్రథమ సమావేశంలో ఈ క్రిందితీర్మానం వచ్చిందట.

"సౌందర్యాభివృద్ధికై విక్రయించబడే సాధనాలను స్త్రీ లెవ్వరు కొనకూడదు. దానికి ఉపయోగింపదలచిన ద్రవ్యాన్ని ప్రజోపయోగకరమైన సంస్థలకు విరాళాలిచ్చి దానికై ఉపయోగింపవలయును."

ఏకగ్రీవంగా ఈతీర్మానము సభ్యులందరూ ఆమోదించారట.

ప్రపంచమంతాకూడ ఇట్టి స్త్రీ ఉద్యమాలు బలపడినట్లయితే ఆర్థికంగా ప్రపంచం ముందంజ వేయడంలో నిలిచిపోను.

★

ఉత్తర హిందూస్థానంలో బారిలీ అనే ఒక నగరంలో ఉంటున్న వాకలీ మొన్నమొన్ననే హృద్రోగంతో పరమపదించాడట. చచ్చేనాటికి యితనివయస్సు 140 ఏండ్లట. సిపాయీల తిరుగుబాటునాటికి అంటే 1857 సం॥నాటికి యితనికి 57 ఏండ్లట.

★

నెల్లూరుకు తూర్పు 3 మైళ్లలోవుండే చింతారెడ్డిపాళెం మజరా రాజుపాలెంలో ఒక పురోహితుడున్నాడు. వానికిప్పుడు 103 సం॥లవయస్సు. పౌరోహిత్యం ఇంకా ఓపికతో చేస్తున్నాడు. ఇతనికి 70 సం॥ల వయస్సులో పెండ్లిఅయిందిట.

★

హిందీఫిల్ములలో హాస్యనట చక్రవర్తి బిడో ఆడ్వానీయొక్క యిద్దరు చెల్లెండ్రకు, ఒక తమ్ముడికి పండ్లులేవుగదా ఆసలు చిగుళ్లేలేవట. సృష్టికర్త ఆపండ్లన్నీ పురూరుకు ఎగుమతిచేశాడు కాబోలు?

★

గాంధీగారు 72 సంవత్సరముల వృద్ధుడయినాడు. సంవత్సరాలు ఎన్నిగడచినా ఆతని నేమీ బలహీనం చేయజాలవు. ఎందుచేత? అతను సామాన్య మనుజుడేకదా!

దానికంతటికీ ఆయనయొక్క మనోబలమే కారణం. మొన్న గాంధీగారు తన జన్మదిన సందేశంలో ఇలాఅన్నారు.

"నా జన్మదినోత్సవాలు జరిగేది నేను బ్రతికున్నంతవరకే. నా తదనంతరం అవి జరుగవు. అందువల్ల నా జన్మదినోత్సవాలకు "ఖాదీవారం" అని నామకరణమిచ్చాను.

చూచారా! స్వార్థత్యాగమంటే ఏమిటో అర్థంగానివారికి ఈమాటలు పంపుపట్టి కోట్లో పెట్టినట్లు.

★

వీరినిగురించి మరోవిషయం.

బొంబాయిలో అ॥ భా॥ కాంగ్రెసు జరిగిన తదనంతరం గాంధీగారికి స్టేషనువద్దకు బ్రహ్మాండమైన వీడ్కోలివ్వబడింది. ఆయనను సందర్శించడానికి వచ్చిన వేలకువేలు జనంలో 4గురు ఆస్ట్రేలియన్ సైనికులు ఆగుంపులోనుండి నెట్టుకొని గాంధీవద్దకువెళ్లారు. గాంధీగారు వారిని కలసి సంతోషిస్తూ వారడిగిన ప్రశ్నలకు కొన్ని విచిత్ర సమాధానాలిచ్చారు. దానికి వారు మిక్కిలి సంతోషించారు. వారిలో ఒకడు ఇలా అన్నాడట.


"నేను మాయింటికి పోయినతర్వాత మావారితో మహోన్నతమైన చిన్నగాంధీని దర్శించాను అని సగర్వంగా చెప్తాను"

జ్ఞాననేత్రాలతో వీక్షించినచో మహోన్నతము అనిన్నీ భౌతికచక్షువులతో వీక్షించిచే చిన్న అనిన్నీ దీని అంతరార్థం.

★

కాంగ్రెసేమైనాసరే, ఎట్లయినాసరే, భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చేతీరుతుందని యస్. ఇ. కేమ్సులంటే!

బ్రిటీషువా రేమైనాసరే, కేమ్సుగారేమైనాసరే భారతదేశానికి మాత్రం స్వాతంత్ర్యం వచ్చితీరుతుంది. రాజాజీఅన్నాడు.




డోంగ్రేగారి

బాలామృతము

బలహీనమైన బిడ్డలకు

పుష్టియున్ను బలమున్ను

ఆరోగ్యము నిచ్చును.



SALE! SALE! SALE! Reduced Sale Price Rs. 3-12-0



జెంట్స్ లివర్ రిస్టువాచ్ నెం. 44

పూర్వపు ధర రు. 8. ఇప్పటిధర రు. 3-12-0. స్విడ్జర్లాండ్ దేశములో లివర్ పాటనులతో చేయబడినవి. ఒక్క నిమిషమైనను తేడా లేక కాలం సరిగా చూపును. ఇండియా అంతటను అనేక వేలు యీమాదిరి గడియారములు అమ్మియుంటిమి. కాని యింతతక్కువ ధరలకు అమ్మియుండలేదు. చేతియందు ధరించిన బంగారపు ఆభరణమువలె యుండును. రోల్డుగోల్డు కేసు నెం. 44 రు 3-12-0. 3 సం॥ గ్యారంటీ.

వెస్టరన్ స్విస్ వాచ్ కంపెనీ, పోస్టుబాక్సు 68, మద్రాసు.

**Western Swiss Watch Co,**

*Direct Importers* POST BOX No. 68 MADRAS.

## గొత్తిరద్దు శాసనం

—*—

(4-వ పేజీ కొరవ)

(3) సదరు పత్రంయొక్క నకలు శ్రీ ఏజెన్సీ సబ్ కలెక్టరుగారికిగాని, వారు ఏర్పరచిన మరియొక ఉద్యోగస్థునికిగాని చూపించాలి.

(4) సదరు పత్రములో పనిచేసేకాలము ఒక సంవత్సరమును మించిఉండకూడదు.

(5) సదరు పనిచేసేవానికి, చేయించుకొనే మనిషి, యివ్వవలసినజీతం సర్కారు నిర్ణయించుటకు అధికారంగలదు. సర్కారు అలా నిర్ణయించనిచోట్ల భోజనం పెట్టకపోతే నెలకు రు 7-0-0 ఏడురూపాయలకున్నూ, భోజనం పెట్టినయెడల నెలకు 4-0-0 నాలుగు రూపాయిలకున్నూ, తక్కువ కాకుండా, పనిచేయించుకునే మనిషి పనిచేసేవానికి ఇచ్చితీరాలి.

(6) ఈశాసనం వచ్చేటప్పటికి అమలులో ఉన్న గొత్తిలందరకు పై పద్ధతుల ప్రకారం జీతాలు లెక్కచూచి, జమాఖర్చులు తేల్చేవరకు గొత్తిలు పనులు చేయనక్కరలేదు.

(7) పనిచేసే మనిషి పత్రం ప్రకారం తాను చేయవలసినపని, చేయడానికి ఎప్పుడిష్టం లేకపోయినా, ఆ తేదీకి తాను చేసినపని విలువపోను ఇవ్వవలసినది పనిచేయించుకునేవానికిచ్చి మానివేయవచ్చును.

(8) పనిచేసేమనిషి పత్రం వ్రాసిఇచ్చినవాడు చనిపోయినట్లయితే అంతటినుంచి పత్రం చెల్లదు.

(9) పత్రంలోని సొమ్మును సదరు చనిపోయిన వాని పిల్లలువగైరా వారసులవలనగాని, వాని ఆస్తివలనగాని, పనిచేయించుకొనువాడు రాబట్టకూడదు.

(10) పనిచేసేమనిషి తాను చేయవలసిన పనిపాట్లు చేయుటలేదనిగాని లేక శ్రద్ధగా చేయటంలేదనే కారణంవలనగాని పని చేయించుకునే మనిషి, ఒకనెల ముందుగా సదరు పనిచేసేవానికి నోటీసునిచ్చి శ్రీ సబ్ కలెక్టరుగారికి దరఖాస్తు చేసి, వారిద్వారా తనకు రావలసిన బాకీసొమ్మును రాబట్టుకోవచ్చును.

ఈప్రదేశాల్లో యేమనిషైనా, పై శాసనానికి వ్యతిరేకంగా యిదివరలోనున్న గొత్తిపద్ధతి ప్రకారంగాని, మరియొక యే యితర యేర్పాటు ప్రకారంగాని, ఒకమనిషిచేత పని చేయించినా రు 200-0-0 రెండువందలరూపాయలు జుల్మానాగాని, 6మాసములు (కఠిన లేక విడి) శిక్షకుగాని బద్ధుడగును. అల్లాగే యీశాసనంక్రింద పనిచేయించుకునే మనిషి, తన ఒడంబడిక పత్రాన్ని, శ్రీ ఏజెన్సీ సబ్ కలెక్టరుగారు, లేక ఆయన నియమించిన ఉద్యోగస్తునియొద్దకు సదరుపత్రం నకలు దాఖలు చేయుటకు తప్పిపోయినా, సదరు పని చేయించుకునే మనిషి సదరు పత్రంలోని షరతుల ప్రకారం భోజనం పెట్టకపోయినా, ప్రతిఫలం యివ్వకపోయినా, ఏయితర షరతులకు భిన్నంగా నడచుకున్నాకూడా రు 200 జరిమానాకుగాని, 6 మాసములు (కఠిన లేక విడి) శిక్షకుగాని పాత్రుడగును. ఈపత్రములక్రిందవచ్చేతగాదాలను శ్రీ ఏజెన్సీ తహశీలుదారులుగాని, డిప్యూటీ తహశీలుదారులుగాని అర్జీలు పెట్టుకుంటే, పరిష్కారం చేస్తారు. ఈశాసనంక్రింద వచ్చే ఏవిషయంలోనైనా సివిలుకోర్టులకు అధికారంలేదు. దీనిక్రింద కొండజాతివారు వ్రాసుకునే కాగితాలు, ఫిర్యాదులు, దరఖాస్తులు, అర్జీలకు ఫీజులేదు. ఏజెన్సీ తహశీలుదారులు 16వ సెక్షన్ క్రింద సాక్షిపత్రాలనుగురించి యిచ్చే తీర్పులపైన, శ్రీ ఏజెన్సీ సబుకలెక్టరుగారికి రివిజను అధికారంగలదు.

ఈ శాసనంక్రింద పని చేయించుకొనేవారు ఇచ్చిన అడ్వాన్సుకు వడ్డీనిగురించి పత్రంలో నిర్ణయించుకోవాలి. అది నెల 1-కి నూటికి 0-8-0 ఎనిమిదిఅణాలకు మించి ఉండకూడదు.

## కరకంబాడి సభలపై రౌడీల దౌర్జన్యం.

### పోలీసుల ప్రోత్సాహం.

22 తేదినుండి జిల్లారాజకీయ నాయకులు తాలూకా అంతా ప్రచారంచేసి రైతుపంటకు కనీసధర నిర్ణయించమనికోరడం మున్నగు విషయములగూర్చి ప్రచారం సాగించుటకు ప్రోగ్రాం నిర్ణయించబడెను.

22 తేది చిత్తూరుజిల్లా కరకం సభాఏర్పాట్లు జరిగెను. కాని కొందరు రౌడీలువచ్చి కాంగ్రెసు నాయకులను తిట్టడం, పందిళ్లు కూలదోసివేయడం, రైతులను రాకుండా నిర్బంధించడం, పూరివెలుపలకేరి సభలుచేయమని చెప్పివచ్చినరైతులనంతా వెళ్లగొట్టడం జరిగింది. ఈ చర్యలన్నీ పోలీసులు పలికిన నిందావాక్యాలు బెదిరింపులు అసహ్యకరమైనవి.

వారెంత దౌర్జన్యానికి పురికొల్పినా రైతు కాంగ్రెసు ప్రచారకులు శాంతంగా ఉండిరి.

ఈదౌర్జన్య ప్రయత్నాలుజూచి సభ ఆపివేయబడెను. సభలు జరపకూడదంటే 144 సె. ప్రయోగించి ఆపడం ధర్మంగాని ఈ రౌడీజం ఏమిటి? ఈచిలిపిచేష్టలేమిటి? దీన్నిగూర్చి పైఅధికారులు విచారిస్తారా?

చెంగయ్య.
రంగనాథం.
రత్నం

## కావలి విద్యార్థి సంఘం.

పై సంఘంవారు బి. యస్. హరిగారి అధ్యక్షతక్రింద సమావేశమై క్రింది తీర్మానములుచేసిరి.

### జిల్లాబోర్డు వారికి.

1. టైపురైటింగ్ ఉపాధ్యాయుడు లేనందున బాధపడుతున్నాం. వెంటనే నియమించాలె 2. విద్యార్థులసంఖ్య పెరిగినందున అదనపు భవన నిర్మాణం అవసరం 3. బంతిఆట మైదానానికిమట్టిగాని, కంచెగాని, వేయించవలెను. 4. మంచినీటి వసతి కలిగించాలె. 5. వైద్యశోధనకు ఉపకరణాలు కావాలె. 6. గ్రంథాలయం స్థాపించాలె. 7. ఆధునిక దృక్పథంగల పఠనీయ గ్రంథాలు నిర్ణయించాలె. 8. 9వ నెలజీతం తీసివేయడం స్టేషనరీ రుసుం తగ్గించడం జరగాలె 9. విద్యార్థి సంఘాన్ని గుర్తించాలె.

ఇవి ప్రెసిడెంటుగారువెంటనే అములుజరుపాలె.

### విద్యాశాఖవారికి.

పరీక్షా కేంద్రాలు రద్దుచెయ్యాలె; దినానికి ఒక పరీక్షమాత్రమే జరపాలె; పరీక్షరుసుం తగ్గించాలె.

విద్యార్థి సంఘనిర్మాణ కార్యక్రమానికి సంబంధించి ప్రజారోగ్య విషయంలోనూ, బీదవిద్యార్థులకు సాయంచేయడం పట్లను అధనపు శ్రద్ధచూపవలెను.

యం. రమణారెడ్డి,
సెక్రటరీ.

## తలపై నాగుబాము

రాయవోటిఅనే గ్రామంలో నాగమల్లయ్య అనే ఒకవిద్యార్థి ఒకతోటలో చెట్టుక్రింద నిద్రించుచుండగా ఒక పెద్దనాగుబాము పడగవిప్పి అతనితలపై ఆడినదట.

ఇతనికి రానున్న మహర్దశేట్టిదో?







మోతాదులో మోహనరూపం

ఆమె కళ్లారాచూచింది. తోడి స్త్రీలు మెంతోమంది, "లోధ్ర" సేవించడం. అలా సేవించిన వారందరికీ గర్భాశయ రోగములు నివర్తిమైనవి; గుమ్మడిపళ్లలాంటి కుమార్లనూ కుమార్తెలనూ కన్నారు. అందువల్లనే మోతాదులో మోహనరూపం చూస్తూవుంటుందిఆమె.

"లోధ్ర" స్త్రీలకు పరిపూర్ణారోగ్యాన్ని ప్రసాదిస్తుంది. గర్భాశయరోగాల్నిపారద్రోలి సత్వం తానప్రదాయిని ఔతుంది. అందువల్ల యెటువంటి రుగ్మతలువున్నా స్త్రీలు "లోధ్ర" సేవించాలి.

"లోధ్ర" సర్వత్ర విక్రయం






(ట్రేడ్ మార్కు)

రిజిస్టర్డు 2480

కాకర్ల కామాక్షయ్యగారి

పక్షవాత నివారిణి డిపో.

మా ధన్వంతరి గుళికలు పక్షవాతం, ఉబ్బువాతం, చిమ్మ, తిమ్మెర్లు కదిర్చి కోట్లకొలది జనులకు ఆపత్కాలములో ప్రాణదానము చేసి ప్రపంచ మంతటను ప్రసిద్ధి చెందినది. కాకర్ల కామాక్షయ్యగారి ఫోటోమార్కుగల ఔషధములు మాత్రమే వుపయోగించుడు.

యితరులు యిదేపేరు పె... చున్నారు గనుక ... గ్రహించుడు.

6 రోజులకు ధన్వంతరి గుళికలు, తైలం, కంటి...

కాకర్ల వెంకటప్పయ్య, నేటివ్ డాక్టరు, ...

183 కాకర్లవారివీధి, ...

## హిందీ ప్రచారవారము

తేది 30-9-40 నుండి 6-10-40 వరకు వారం రోజులు ఆంధ్రదేశమునందంతటను హిందీప్రచార సప్తాహమహోత్సవము జరిపి శ్రీ వాగీశ్వర హిందీ ప్రచారనిధికై 28 వేల రూప్యములు సమర్పించవలెను. ఈనిధివలన లభించు హైకముతో హిందీ విద్యాలయము పుస్తకాలయము, పఠన మందిరము, కార్యాలయభవనము నిర్మింప సంకల్పము కలదు.

కొండ వెంకటప్పయ్య,
అధ్యక్షుడు.
ఆ॥రా॥హిందీ ప్రచారకసంఘం బెజవాడ.

★

### విజ్ఞప్తి.

భారతజాతివికవాక్యమునకు, స్వరాజ్య సంపాదనకును భారతదేశమున కంతకు హిందీభాష సామాన్యభాషగా నుండవలెనని దేశనాయకులగు మహాత్మ గాంధి మొదలగువారు ఉద్దేశించిరి.

1936 లో ఆంధ్రరాష్ట్ర హిందీప్రచారసంఘం ఆంధ్రుల ప్రత్యేకవ్యక్తిత్వమును, స్వయం సహాయశక్తి యునాటుటకై స్థాపించబడినది. ఈసంఘము వారిచే కీ॥ శే॥ వాగీశ్వరరావుపంతులుగారి సంస్మరణార్థమై హిందీప్రచారమునకుగాను ఆంధ్రరాష్ట్రమునందు ఇరువదియైదువేల రూప్యములు శ్రీవాగీశ్వరరాయ హిందీ ప్రచారనిధిగా వసూలుచేయ తీర్మానించబడెను. ఈనిధి ఏలూరువాస్తవ్యులగు శ్రీ ఈదర వెంకట్రావుపంతులుగారి నూటపదహార్ల విరాళముతో ప్రారంభింపబడినది. ఈవారం ఆరంభించువాటికి రు 2044-13-8 లు వసూలు అయినవి. శేషించిన రూప్యములు ఈవారములో వసూలు చేయవలసియున్నది. ఈమొత్తము పూర్తియగుటకుగాను ఈ నిధికి ఆంధ్రరాష్ట్రీయులందరు తమశక్తికొలది విరాళములనొసంగి భారతజాతీయతను ఆంధ్రజాతికిని సర్వసమన్వయము గావించిన ఆమహనీయునియెడ కృతజ్ఞతను ప్రకటించి ఆంధ్రరాష్ట్ర హిందీప్రచార సంఘమును, తద్వారా ఆంధ్రరాష్ట్ర హిందీ ప్రచారమును చిరస్థాయిగా నొనర్చి తమకుగల హిందీ భాషాభిమానమును ప్రదర్శించవలయునని మనవి.

★

### సత్రంవద్దసభ.

సెప్టెంబరు 30 తేది సాయంకాలం 6 గంటలకు శ్రీ ఓరుగంటి వెంకటసుబ్బయ్యగారి అధ్యక్షతను నెల్లూరు టవునులో తిప్పరాజువారి సత్రం వద్ద హిందీప్రచార ఆవశ్యకతను గురించి ఆంధ్ర హిందీప్రచార సమితి అగ్రాసనులు శ్రీ ఉన్నవ రాజగోపాలకృష్ణయ్యగారు ఉపన్యసించినారు. శ్రీయుతులు పంచాగ్నుల నరసింహం, కనుపర్తి రామమూర్తి, మండి జగన్నాథంగార్లుకూడా మాట్లాడినారు.

నెల్లూరుజిల్లాలో హిందీ ప్రచార కార్యక్రమమునకై పౌరులందరు తోడ్పడవలెననియు ఇదివరలో హిందీప్రచారంలో నెల్లూరు ముందంజ వేసినదనియు, అట్లే యిప్పుడు హిందీప్రచారానికి హృదయపూర్వకంగా నెల్లూరుజిల్లా వాసులు తోడ్పడవలెననియు అధ్యక్షులు జ్ఞాపకము చేసినారు.

అందరికీ తెలిసినకథ:

షూటింగు పూర్తికావచ్చింది




DIRECTION
S. V. S. RAMA RAO

It's Santha & Vasundhara's Production.

శాంత - వసుంధర పిక్చర్సు, 3. గంగయ్యమ్మకావీధి, రాయపేట, మద్రాసు.

50 సం॥లుగా ప్రఖ్యాతిచెందిన

మదనమంజరి మాత్రలు

ధాతుక్షీణత మలబద్ధకము, స్వప్న స్ఖలనము, వీటికి ఉత్కృష్టమైన గుణమును ఇచ్చును. ఇవి రక్తమును, వీర్యమును, అధికపరచి కామమునకు క్రొత్త ఉత్సాహం కలిగించును. వెల డబ్బీ రు 1.

రమణ విలాసిని

కామశక్తిని వృద్ధిపరచి, శీఘ్ర పతనమును నిలిపి ఎల్లరకును సంభోగములో తృప్తి కొందింపును. వెల డబ్బీ రూ 1.

మదనమంజరి ఫార్మసీ,
(Z) 184 చైనా బజారురోడ్డు, మదరాసు.
నెల్లూరు: ఆర్యన్ ఫార్మసీ, ట్రంకురోడ్డు.
కావలి : ఓరియంటల్ స్టోర్సు.

బిల్డింగు, ఇర్రిగేషన్ పనులకు

అమూల్య సలహాలు

ఇ. రామానుజులుశెట్టిగారు డి. పి. డబ్ల్యు డిపార్టుమెంటులో ఓవర్‌సియరుగా 4 జిల్లాలలో 38 సం॥లు పనిచేసి బిల్డింగు ఇర్రిగేషన్ లలో విశేష అనుభవము, నిపుణత పొందినవారై ప్రస్తుతం కోర్టు కమీషనరుగా వున్నారు. ఇండ్లప్లానులు, ఎస్టిమేట్లు, ఎస్టేట్ల సర్వే గొప్ప కట్టడములను సూపర్‌విజను, ఇర్రిగేషన్ పనులు, సిమెంటు కాంక్రీటు పనులు చక్కగా చేయగలరు. ఈపనులు చేయించువారు వీరి సలహాలను, సహకారమును పొందినట్లయితే మోసము అనవసర వ్యయము, నష్టము, కాలయాపనము మొదలగునవి లేకుండా నమ్మకంగా పనులు జరిపించుకొని లాభపడవచ్చును.

అడ్రసు:

ఇ. రామానుజులుశెట్టి, ఇ ఏం. వి. టి. ఎ
రిటైర్డు పి. డబ్ల్యు. డి. ఓవర్సియరు,
స్టోనుహౌసుపేట, నెల్లూరు.

ఉచితము.

మీరు గనోరియా (సెగ లేక పచ్చ కాక) అను వ్యాధి నుండి బాగుపడవలెనిన మాచే వ్రాయబడిన:


"సెగరోగము"

అను పుస్తకమును చదువుడు. మీరు కార్డు వ్రాసిన తక్షణమే సుందరమగు పుస్తకము ఉచితముగా పంపెదము.

గనోరియా లేబరేటరీ,
నెల్లూరు.

కుష్ఠు బొల్లి : వగైరా

కుష్ఠు, బొల్లి, మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స: కేటలాగు ఉచితం బి. రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) ప్రొప్రయిటరు జె. వి. రెడ్డి, గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా




ఒకసారి "వెల్‌కమ్" బీడీ త్రాగిచూచిన దానిసువాసన, శ్రేష్ఠత మీకు తెలియగలదు—

# ఫిలిం రంగం

## కాంచనమాల పెండ్లి?

మద్రాసు 3-10-40.

కోయంబత్తూరు సెంట్రల్ స్టుడియో ప్రొప్రయిటరును కాంచనమాల వివాహమాడుతుందనీ, ఇ. వి. రామస్వామి నాయకర్ గారి సమక్షాన నవంబరు 5 తేదీన యీ వివాహం జరుగుతుందనీ, భూనభోంతరాళాలు మారుమ్రోగే వదంతి మద్రాసులో ధ్వనిస్తున్నది. ఇదెంతవరకు నిజమో

—మా మద్రాసువిలేకరి.

★

## బాలనాగమ్మ.

శాంతా-వసుంధర పిక్చర్సువారి "శాంత బాలనాగమ్మ" షూటింగు మూడువంతులు పూర్తి అయిందనీ, ఈ నెలలోనే విడుదలచెయ్యాలని డైరెక్టరు రామారావుగారి సంకల్పమనీ, తెలుస్తుంది.

ఇందులో ఎస్. వరలక్ష్మి, రాజేశ్వరరావు, వరబ్రహ్మశాస్త్రి, ముంజులూరు ఇత్యాది తారాగణం నటించింది.

★

## సినిమా ఆపరేటర్ల పరీక్ష.

సినిమా ఆపరేటర్లకు క్రొత్తగా ప్రభుత్వం పరీక్షపెట్ట తీర్మానించుకొన్నది. పరీక్షాబోర్డులో గవర్నమెంటుం ఛీఫ్ ఎలక్ట్రికల్ యిన్స్పెక్టరు, దక్షిణయిండియా ఫిలించేంబరు తరపున 4 గురు సభ్యులు ఉందురు. ఈబోర్డు సర్టిఫికేట్లనిస్తుంది. ఇన్స్పెక్టరు దాన్నిబట్టి లైసెన్సుయిస్తాడట.

★

## వై. వి. రావుగారు

నెల్లూరులో ఫైన్ ఆర్టు సొసైటీవారు ప్రదర్శింపబోవు "మీరాబాయి"లో వై. వి. రావుగారు కూడా పాత్రధారణచేస్తారట కాని వారి కలకత్తా ప్రయాణంలో యిది సాధ్యమా?

★

## 'మా సారథి మానసపుత్రుడు'

---

ప్రియమిత్రులకు-నమస్సులు:

"ఇల్లాలు" ను మీ సమక్షానికి అనువుటతో నా బాధ్యత తీరింది. అయితే ఆ బాధ్యత తీరుటతోపాటు, సారథి మూడవ చిత్రాన్ని గురించి విషయ నిర్ధారణ చేయాల్సిన భారం వెంటనే పైబడింది.

ఈ సంగతి లోగడ మనవిచేసుకునే వున్నాను. అన్నట్టు- కొందరు అభిమాన పురస్సరమయిన చక్కటి సలహాల నిస్తూ నాకు జాబులు వ్రాసివున్నారు కూడాను.

అమూల్యములయిన ఆ జాబులన్నీ పరిశీలించి చూసేసరికి- సారథి ఒక భక్తిరసభరితమైన చిత్రాన్ని తీస్తే చూడాలనే ఉత్కంఠ నాకు స్పష్టపడింది.

సరే, ఆ అభిలాషనే తీర్చ గోరుతున్నాను. పరమభాగవత శిఖామణి ఐన పోతనామాత్యుని పూత చరిత్రాన్ని చలనచిత్రంగా రూపొందించి, రఘురాముని పదకమలాలకు అంకితంచేస్తున్నాను,

హృదయ పూర్వకమైన మీ ఆశీర్వాదాలే నాకు విజయాశీశులు. అవిఅందుకుంటూనే కార్యక్షేత్రానికి పో సిద్ధమౌతున్న

మీ 'సారథి'

రామబ్రహ్మం.

## ఆ శీ స్సు లు.

"చిరంజీవ! చిరంజీవ!! సుఖీభవ!! సుఖీభవ!!! సర్వేగ్రహాశుభఏకాదశస్థాన ఫలదా వరదాభవంతు"


—అమీర్ క్రిస్.

---


# ఆ ప్రేమాలింగనలో హృదయాలు ఏకమైతీరాలి!

ఆమెకున్నది మధురస్వప్నం; అతనిప్రేమకు ఆటంకాలు, పాత భావాలు; వారి జీవితాలకు మధ్య అతఃకుల బొంత ఆ డైరెక్టరు·

తాత్కాలికావేశాలకు ప్రేమముందు స్థానంలేదు




# వి శ్వ మో హి ని లో

లలిత: వై.వి.రావు: నాగయ్యల అద్భుతాభినయాన్ని తృప్తిగా చూడ్డురుగాని

డైరెక్టర్: వై. వి. రావు

సర్తన: కలకర్ణి శ్రీనివాస్ బి. ఏ., * మ్యూజిక్: వి. రామచంద్రరావు * ఆర్టు: టి. వి. యస్. శర్మ * స్టూడియో: న్యూటోన్

వివరాలకు : శ్రీ జగదీశ్ ఫిలిమ్సు, 11, ఆరమ్సు రోడ్డు, కీల్పాక్, మద్రాసు.


Printer, Publisher, and Editor: N. V. Ramanayudu, Zamin Ryot Power Press, 168 Danduvari St. Nellore.